RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440



తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 149 పేజీలు: 08 శుక్రవారం14నవంబర్2025


## నేడు జూబ్లీ ఫలితం




ప్రజా గొంతుక డెస్క్ ఉప ఎన్నిక కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. శుక్రవారం ఓట్ల లెక్కింపు చేపట్టనున్న నేపథ్యంలో యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని మీడియా సెంటర్‌లో గురువారం కౌంటింగ్ విధానాన్ని మీడియా ప్రతినిధులకు వివరించారు. కౌంటింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ చేస్తామన్నారు. నోటాతో కలిపి 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున ఈసీఐ నుంచి ప్రత్యేక అనుమతి తీసుకుని ఈసారి 42 టేబుళ్లను ఏర్పాటు చేసి గరిష్ఠంగా 10 రౌండ్లలో లెక్కింపు పూర్తిచేస్తామని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను ఈసీఐ సాధారణ పరిశీలకులు, ఈసీఐ బృందం పరిశీలిస్తుందని అన్నారు.

## భవిష్యత్తు సిటీగా విశాఖి




ప్రజా గొంతుక డెస్క్ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. తాను రెండోసారి ఐటీ శాఖా మంత్రిగా ప్రమాణం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఐటీ సెక్టార్ దూసుకుపోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానన్నారు. విశాఖలో త్వరలో 30 వేల ఉద్యోగాలు వస్తున్నాయని, గూగుల్ సంస్థను ఇక్కడికి తీసుకువచ్చేందుకు ఎంతో శ్రమించామన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించిందన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్‌తో పాటు ప్రపంచంలో ప్రముఖ సంస్థలన్నీ విశాఖలో తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయని, యువతకు ఉద్యోగావకాశాలు మరింత మెరుగవుతాయన్నారు.



### ఎరుమేలిలో రసాయనాల
## కుంకుమ నిషేధం

ప్రజా గొంతుక డెస్క్ ఎరుమేలిలో రసాయనాల కుంకుమ విక్రయాలకు కేరళ హైకోర్టు కళ్లెం వేసింది. భక్తుల ఆరోగ్యమే తమకు ముఖ్యమని, కెమికల్స్‌తో తయారైన కుంకుమను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు జస్టిస్ వి.రాజా విజయరాఘవన్, జస్టిస్ కేవీ జయకుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పునిచ్చింది. కేరళ ప్రభుత్వం ఈ విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది.





### 24 గంటలు అందుబాటులో
## ఈవీ మెగా చార్జర్లు

ప్రజా గొంతుక డెస్క్ టాటా.ఈవీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా 14 కొత్త మెగా చార్జర్లను ప్రారంభించినట్లు ప్రకటించింది. వోల్ట్రాన్ భాగస్వామ్యంతో వీటిని అభివృద్ధి చేసినట్లు తెలిపింది. ఇవి పూర్తిగా మనుషులతో నిర్వహించే చార్జర్లు అని.. సౌకర్యమైన, మన్నికైన సేవలను అందించడమే లక్ష్యమని ప్రకటించింది. రోజులో 24 గంటలూ వీటి సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా ఇలాంటి మెగా చార్జర్లు 70 ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపింది.



### పరీక్షల ఫీజు చెల్లింపు
## గడువు పెంపు

ప్రజా గొంతుక డెస్క్ పదవ తరగతి విద్యార్థులకు గుడ్ న్యూస్ తెలిపింది ప్రభుత్వం. రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పాఠశాల విద్యాశాఖ పొడిగించింది. నెల 20వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజు చెల్లించొచ్చని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆలస్య రుసుము రూ.50తో ఈ నెల 21 నుంచి 29 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొంది.




### ముంచుకొస్తున్న
## మరో తుఫాను

ప్రజా గొంతుక డెస్క్ ఈనెల 19 లేదా 20వ తేదీన దక్షిణ అండమాన్ సముద్రం/ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది బలపడి తుఫాన్‌గా మారుతుందని వెల్లడించారు. కాగా, ఇది ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా దిశగా రానుందని అంచనావేశారు. దక్షిణ కోస్తా జిల్లాలపై దీని ప్రభావం ఉంటుందని విశ్లేషించారు. రానున్న రెండు, మూడు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ వర్షాలు కురిసి, ఆ తర్వాత వాతావరణం పొడిగా ఉంటుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అధికారి తెలిపారు.

## రోడ్లకు ఐటీ సంస్థల పేర్లు

ప్రజా గొంతుక డెస్క్ భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయన హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం14నవంబర్2025

## నూతనవధూవరులనుఆశీర్వదించిన బి ఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు ...వడ్త్య రమేష్



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:13నల్గొండ జిల్లా డిండి మండలం ఏర్రారంకి చెందిన ఇస్లావత్ కొండ - పద్మ దంపతుల కుమారుడు పవన్ కుమార్ - ఝాన్సీ లా వివాహం నాగార్జున సాగర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్- దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## చందాల కోసం స్కూలు యాజమాన్యంపై దాడికి పాల్పడిన విద్యార్థి సంఘం నాయకులు.




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 13 నవంబర్ 2025.వరంగల్ ఉమ్మడి జిల్లాలోని హన్మకొండ జిల్లా కేంద్రంలోని స్టైల్ డీజీ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాస్ వర్మపై చందాల కోసం వెళ్లి దాడికి పాల్పడిన విద్యార్థి సంఘం నాయకులు. దాడి చేసిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన స్కూల్ యాజమాన్యం.ఈ దాడికి నిరసనగా ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ విద్యాంస్థలు దాడిని ఖండిస్తూ , వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నట్లు ప్రకటించిన ట్రస్మా ప్రతినిధులు. ఇలాంటి సంఘటనలు మరల మరల పునరావృతం కాకూడదని , ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం కోరుతున్నారు.

## నవ శకం ఆధ్వర్యంలో విన్సెంట్ స్కూల్ ఎహె యం కు వినతి పత్రం అందజేత



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎరుపాలెం మండల కేంద్రంలో గల సెంట్ విన్సెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ రాయ్ మరియు ఫాదర్ జమీల్ కు నవశకం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది స్కూలులో చదువుతున్న దిగువ మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించాలని కోరుతూ నవశకం ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ ఎర్రుపాలెం మండలం నవసకం ఇన్చార్జి మారబత్తుల మోహన్ రావు ప్రధాన కార్యదర్శి సగుర్తి వెంకటేష్ నవసకం ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరావు నవసకం కార్యదర్శి బొక్క బుజ్జి బాబు కార్య నిర్వహణ అధ్యక్షులు దేవరకొండ సుధాకర్ గారు, నవ శకం కోశాధికారి కుంపటి నాగమల్లేశ్వరరావు నవసకం సలహాదారులు బలుగూరి వెంకయ్య నవ సగం పెద్దలు లక్ష్మీ వివిధ హొదాలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన కటికల శ్రీనివాసరెడ్డి (హెూంగార్డు) శ్రీమతి రాధ దంపతుల ఏకైక కుమారుడు చిరంజీవి మణికంఠ రెడ్డి చంద్రహాసినిల వివాహ వేడుకకు ఖమ్మం దానవాయిగూడెంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మధిర పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య మర్లపాడు సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి చల్లా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో కాకతీయుల యుగానికి చెందిన శ్రీ సుందర మౌలేశ్వరస్వామి పురాతన దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.ప్రభుత్వాన్ని పూర్తిగా ప్రజలకు అంకితం చేశాం.రాష్ట్రంలో ఎంత విద్యుత్ అవసరం పెరిగినా అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నాం. ఉచిత విద్యుత్తు, రైతులకు ఉచిత సరఫరా అన్నవి కాంగ్రెస్ ప్రభుత్వాల కట్టుబాట్లు. ప్రజల సొమ్మును దోచుకునే వ్యవస్థలకు తావు ఇవ్వం.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణం పూర్తిచేసినంత వేగంగా బిల్లులు విడుదల చేస్తాం.విద్యారంగ అభివృద్ధికి ఎక్కువ నిధులు ఖర్చు చేస్తూ, పిల్లల భవిష్యత్తును బలోపేతం చేస్తున్నాం.మహిళల ఆత్మస్థైర్యం కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం లక్ష్యం.రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. వేలాది ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాం.మధిర నియోజకవర్గంలోని ఇందిరా మహిళా డైరీ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది.మధిర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మీరు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువచ్చేలా నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం అని డిప్యూటీ సీఎం గారు అన్నారు.




## చెన్నారావుపేట ఎమ్మార్వో ను సత్కరించిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 13 నవంబర్ 2025.చెన్నారావుపేట మండలం కు చెందిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు , గురువారం ( 13 నవంబర్ 2025 ) రోజున చెన్నారావుపేట మండల తహసిల్దార్ దిల్వార్ మహమ్మద్ హబీబ్ అలీ ని ఘనంగా సత్కరించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ , వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించి , వారి సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు ఉన్న వారి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల సంక్షేమం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ మరియు వరంగంటి మల్లయ్య , స్వామి , కృష్ణమూర్తి ,కంది నారాయణ రెడ్డి, నరసింహ చారి, బాబు ,తోట ఆనందం, ముత్యం సాంబయ్య, అడప సత్తయ్య, గట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందిని వేటాడితే జైలుశిక్ష తప్పదు.



మధిర ఫారెస్ట్ రేంజ్ ఎస్ఐ వెంకటలక్ష్మి ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర:: అడవి పందిని వేటాడి చంపడం చట్టపరంగా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న "వైల్డ్ లైఫ్ (ప్రొటెక్షన్) యాక్ట్ 1972" ప్రకారం, వన్యప్రాణులను అనుమతి లేకుండా వేట చేయడం నిషేధం.అడవి శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ు ఆ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం, షెడ్యూల్లో పేర్కొన్న ఏ వన్యప్రాణినైనా అనుమతి లేకుండా వేట చేయడం లేదా చంపడం నేరం. ఈ నేరం నిర్ధారణ అయినపుడు సెక్షన్ 51 కింద కనీసం మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు కనీసం ?10,000/- నుంచి లక్ష రూపాయలు వరకు జరిమానా విధించబడుతుంది. పునరావృత నేరాలకు శిక్షా కాలం ఏడు సంవత్సరాల వరకు పెరుగవచ్చు.అలాగే వేటలో ఉపయోగించిన వాహనాలు తుపాకులు, పరికరాలు ప్రభుత్వాధీనంలోకి జప్తు చేయబడతాయి.అడవి శాఖ అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ "ప్రాణాపాయం ఉన్నా లేదా పంటలకు నష్టం జరిగినా ముందుగా చీఫ్ విల్డలైఫ్ వార్డెన్ అనుమతి తీసుకోవాలి. స్వయంగా చర్యలు తీసుకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు," అని తెలిపారు.ప్రకృతిని, వన్యప్రాణులను రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు గుర్తుచేశారు.



## వలిగొండలో బీసీల ధర్మ పోరాట దీక్ష

న్యాయమైన డిమాండ్ కోసం చట్టం చేయాలి సాయిని యాదగిరివలిగొండ నవంబర్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో బీసీల న్యాయమైన డిమాండ్ కోసం ధర్మ పోరాట దీక్షను బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరిబీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ కోసం పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వారు అన్నారు రిజర్వేషన్లు ఎవరో ఇచ్చేది కాదని రాజ్యాంగం కల్పించిన హక్కు అని వారన్నారు ఈ కార్యక్రమంలో దుబ్బ రామకృష్ణ పబ్బు స్వామి శీలం స్వామి రాగిర్ మల్లేష్ గౌడ్ అప్రోచ్ గుండు కృష్ణ రామ్ చందర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు వరంగల్ సిసిఐ కేంద్ర ప్రాంతీయ కార్యాలయం వద్ద నవంబర్ 14 రైతులు ధర్నాను జయప్రదం చేయండి.తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు తల్లాడ:- అధిక వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటను నాణ్యత ప్రమాణాలు సడలించి మద్దతు ధరకు రైతుల నుంచి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 14 కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) వరంగల్ కేంద్ర ప్రాంతీయ కార్యాలయం వద్ద రైతులు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు అన్నారు.గురువారం తల్లాడ మండల కేంద్రము లో ఉన్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా పలు విషయాలు రైతు సంఘానికి రైతులు తెలియజేశారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ప్రారంభించి 20 రోజులైనా నేటికీ 1500 క్వింటాల్ పత్తిని మాత్రమే కొనుగోలు చేశారని ఈ కొనుగోలు కేంద్రం పరిధిలో సుమారు 6 నుంచి 8 మండలాలు రైతులు పత్తిని తీసుకొస్తున్నారని నిబంధనల పేరుతో రిజెక్ట్ చేస్తున్నారు గత్యంతరం లేని రైతులు పత్తిని నాలుగు నుండి ఐదు వేల వరకు దళారులకు రైతులు అమ్ము కోవాల్సిన పరిస్థితి వస్తుందని నిబంధనలను సడలించి పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు .ఎకరానికి 12 క్వింటాల్ పత్తిని కొనుగోలు చేయాలని తేమ శాతాన్ని సడలించాలని కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులనుంచి ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ సంవత్సరం పత్తి కొనుగోలు చేయాలని అమెరికా నుంచి పత్తి దిగుమతులను ప్రోత్సహించటం వలన దేశీయ పత్తి రైతులు మద్దతు ధర లభించక నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ఈనెల 26న కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ వ్యతిరేక విధానాలపై తల్లాడ లో జరిగే నిరసన ప్రదర్శనలో రైతులందరూ పాల్గొనడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు తెలియజేయాలని నవంబర్ 14వ తేదీన సిసిఐ రీజనల్ ఆఫీసు వరంగల్ ముందు జరిగే ధర్నాను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు నిబంధనలు సడలించే వరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే పోరాటాన్ని రైతులందరూ పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు నల్లమోతు మోహన్ రావు, అయినాల రామలింగేశ్వరరావు, పుల్లి కృష్ణయ్య, గుంటుపల్లి వెంకటయ్య ,చల్లా నాగేశ్వరరావు పేరసాని వెంకటయ్య, కుప్పాల నాగేశ్వరరావు, దగ్గుల నారాయణరెడ్డి, బెల్లంకొండ వీర సైదులు, దుగ్గిదేవర మురళీకృష్ణ మూలగుండ్ల నాగేశ్వరరావు వేల్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## ఆర్థికసహాయం అందజేసిన లింగయ్య యాదవ్

వలిగొండ నవంబర్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన మర్రి ఐలమ్మ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం 10000 రూపాయలు అందజేసిన యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 13 నవంబర్ 2025.చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ము తండా గ్రామం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూక్య కొమ్మాలు – లలిత గార్ల దంపతుల కుమారుడు గణేష్ – గీత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, సొసైటీ చైర్మన్ మురహరి రవి , మండల నాయకులు బోడ బద్దు నాయక్ , మండల ఉపాధ్యక్షులు బానోత్ గణేష్. భూక్య కీమా నాయక్ . మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్. మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్ . కందికొండ విజయ్. భాషబోయిన సాంబయ్య.రామలింగం. భూక్య ఉమ్ల.స్వామి.కీర్య నాయక్. లచ్చిరాం. రమేష్ .గుగులోతు వీరన్న.బోడ సాగర్. కర్రి శ్రీను .మాజీ వార్డ్ మెంబర్లు.గ్రామ నాయకులు.పార్టీ నాయకులు, కార్యకర్తలు.ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు.



## చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయండి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు ఈనెల 17న చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కరపత్రాన్ని పెద్దపెల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్లో ఏకు శంకర్ మాదిగ పెద్దపెల్లి జిల్లా కో ఇన్చార్జి ఆధ్వర్యంలో ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి ముఖ్య అతిథిగాలి విచ్చేసి కరపత్రాన్ని విడుదల చేసి అనంతరం వారు మాట్లాడుతూ ఈ దాడి జరిగి నెలరోజు గడిచిన ఈ దేశంలో ఉన్న చట్టపరమైన వ్యవస్థలన్నీ నిందితుడిపై తగిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందడం జరిగింది దాడికి పాల్పడినందుటిని మీద పోలీసులు ఇంకా కేసు పెట్టలేదు అంతేగాక ఇది న్యాయవ్యవస్థలోనే అత్యంత పాశువికమైన దాడిగా అయినప్పటికీ ఇప్పటివరకు న్యాయవ్యవస్థలో సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు తీసుకోలేదు అంతేకాకుండా జాతీయ మానవనుల కమిషన్ కూడా ఈ ఘటనపై సుమోటోగా సీరియస్ తీసుకోలేదు కనుక దేశంలో ఉండబడే దళితులంతా ఈ నెల 17న తలపెట్టిన జంతర్ మంతర్ వద్ద దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ యొక్క కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎంఆర్పిఎస్ ఎంఎస్పి విహెచ్పి నాయకులు నరిగ మల్లేశ్వరి పాలకుర్తి రాజేందర్ మాదిగ పల్లె బాపు మాదిగ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ కన్నూరి ధర్మేందర్ మాదిగ అగ్గిమల్ల కొమురయ్య మాదిగ కాసిపేట రాజయ్య మాదిగ కుమార్ మాదిగ మహేష్ అభిలాష్ కాజీపేట సదానందం కాసిపేట రవి ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



## బాల్య వివాహాల నిర్మూలన కోసం వ్యాసరచన పోటీలు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 13 నవంబర్ 2025. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో వారి సహకారంతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఎంఈఓ బైరి సరళ గారి అధ్యక్షతన , బాల్య వివాహాల నిర్మూలన కోసం వ్యాసరచన పోటీలను , చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉమెన్స్ హబ్ జనరల్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూ బాల్య వివాహల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించి టోల్ ఫ్రీ నెంబర్స్ 1098,181,14567,1930 గురించి తెలియజేశారు షేర్ ఎన్జీవో ప్రశాంతి మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన చట్టం గురించి తెలియజేయడం జరిగింది డిసిపియు నుండి శ్వేత మాట్లాడుతూ పోక్సో యాక్ట్ మరియు నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి తెలియజేశారు మరియు బాల్య వివాహాల నిర్మూలించడం గురించి వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, పిల్లలు పాల్గొన్నారు.



## ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోడు పంపిణీ


ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఈరోజు తల్లాడ మండలం అన్నారు గ్రామంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్, పాల్వంచ మరియు తల్లాడ విజన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోడు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.గత నెలలో గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల్లో అద్దాలు అవసరమైన వారికి తగిన కొలతలు తీసుకొని, నేడు సుమారు 100 మందికి ఉచితంగా కళ్లజోడులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్వంచ సెంటర్ కోఆర్డినేటర్ రాయపాటి వినోద, అడ్మినిస్ట్రేటర్ దేవి చంద్రావు, తల్లాడ విజన్ టెక్నీషియన్ స్నేహ, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రముఖులు ఆపతి వెంకట రామారావు, తంబళ్ల రమేష్, రాయప్ప భవాని, చీకటి రవికుమార్, గొర్ల మోహన్ రెడ్డి, ముద్రబోయిన నాగమణి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటానికి గ్రామస్థానికులు చురుకుగా సహకరించారు. ప్రజల సేవే మా ధ్యేయమని నిర్వాహకులు తెలిపారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.









వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 13 నవంబర్ 2025.నర్సంపేట రూలర్ మండలం చిన్న గురిజాలబీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామ మాజీ ఎంపిటిసి పసునూటి రమేష్ గారి తల్లి ఇటీవల మృతి చెందగా పసునూటి లక్ష్మి గారి చిత్ర పటానికి నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.2). లిరూలర్ మండలోని చిన్న గురజాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుప్పాల మధు గారి తండ్రి పుప్పాల బస్వ రాజం గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న , మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ , మండల ఉపాధ్యక్షులు భానోత్ గణేష్. నామిఒడ్ల సురేష్. మాజీ సర్పంచ్ గడ్డం రాజు,గ్రామ పార్టీ అధ్యక్షులు వేములపల్లి కుమారస్వామి. గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరలింగం. అజ్మీర రాములు తిక్క హరీష్. శంకర్. బొల్ల బకీయ్య. వేములపల్లి దేవేందర్... కార్యకర్తలు .తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## తాలిపేరు ఎడమ కాలువ మరమ్మత్తులు చేపట్టాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తాలిపేరు ఎడమ కాలువ మరమ్మత్తులు చేపట్టి, మూడో జోన్ పరిధి అనగా నడికుడి రెగ్యులేటర్ ఆయకట్టు రైతులకు రెండో పంట సాగు చేసేందుకు సాగునీటిని అందించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు బొల్లి సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు. గురువారం నరసాపురం రైతు వేదిక భవన్లో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ అధికారులు నిర్వహించిన మూడవ జోన్ ఆయకట్టు రైతుల సమావేశంలో బొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్ డి 4, ఎల్ డి 5, కాలువలకు రిపేర్లు చేయించాలని తొలకరి పంటల కు ఈ కాలువల ద్వారా రైతాంగానికి సరైన నీరు అందక నష్టపోతున్నామని ఎమ్మెల్యేకు, ఈఈ కు తెలియజేశారు. అలాగే కిలోమీటర్ కెనాలకు సంబంధించిన లీకేజీలు రిపేర్ చేపిస్తే తాలిపేరు ఆయకట్టు చివర రైతాంగని కూడా నీరు అందుతుందని వారి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం గానీ, ఇప్పటి ప్రభుత్వం రైతు ప్రభుత్వాలు అని చెప్తున్నారు కానీ రైతాంగానికి కావలసిన తాలిపేరు పనులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలు కాలంలో తూరుబాక ప్రాంతంలో నీరు రాక కాలువలు కూడా పూడిపోయినవి అని తెలుపుతూ అధికారులు వెంటనే ఈ విషయంపై దృష్టి పెట్టే విధంగా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో యాస శ్రీనివాస్ రెడ్డి, వర్శ చిన్నారావు, సోడి శ్రీనివాసరావు, కాటబోయిన వెంకటేశ్వర్లు కాటేబోయిన సత్యం గుండె సత్యం గుర్రం వెంకటేశ్వర్లు వేల్పు సింగయ్య వేల్పు పంచమి రావు కుంజా వెంకటేశ్వర్లు కురసం అర్జునతిరుపతి రావు, చలపతి తదితరులు పాల్గొన్నారు.




## 15వ తేదీ ప్రారంభమయ్యే జోడేఘాట్భద్రాచలం బస్సు జాతను విజయవంతం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా గురువారం రామకృష్ణాపూర్ సిపిఐ కార్యాలయంలో. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల.15 నుండి కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ జోడేఘాట్ నుండి భద్రాచలం వరకు జరిగే బస్సు యాత్ర నిర్వహించబడుతుందని కరపత్రాలను విడుదల చేసినారు జోడేఘాట్ నుండి ప్రారంభమయ్యే బస్సు జాతను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి నాయకత్వంలో జోడేఘాట్ నుండి భద్రాచలం వరకు ఇందులో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేల శంకర్ దళిత కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే మణికంఠ రెడ్డి తెలంగాణ ప్రజానాట్యమండలి కళకారులు ఈ బస్సు జాతర వెంబడి ఉండడం జరుగుతుంది నాటి నుండి నేటి వరకు సిపిఐ పార్టీ బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో సమరశీల పోరాటాలు చేసి హక్కులు సాధించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాల ముగింపు సభను డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించడం జరుగుతుంది. 40 దేశాల నుండి ప్రజా ప్రతినిధులు పాల్గొంటారనిఖమ్మంలో జరిగే ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి, శ్రీనివాస్ వనం సత్యనారాయణ, మామిడి గోపి, పార్టీ నాయకులు, పోతర్ల రాములు, కే దేవానంద్, పొలవేన చందర్, మద్దెల శంకర్, జీలకర్ర మురళి, తదితరులు పాల్గొన్నారు

## విద్య వైద్య అంశాలపై సిపిఎం గ్రామీణ సర్వే



సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వలిగొండ నవంబర్ 13 ప్రజా గొంతు ప్రతినిధిప్రజల ఆర్థిక సామాజిక విద్య వైద్య అంశాలపై సిపిఎం గ్రామీణ సర్వేలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు గురువారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల యొక్క ఆర్థిక మరియు సామాజిక విద్య వైద్యం వ్యవసాయ ఉపాధి లాంటి అనేక సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని గ్రామాల్లో అనేకమంది పేద ప్రజలకు నేటికి సెంటు భూమిలేదని ప్రభుత్వ విద్యా వైద్య ఉపాధి సక్రమంగా అందడం లేదని అనేకమంది అరకొరక జీవితాలతో ఎలాంటి ఆదాయం లేక ప్రైవేటు అప్పుల్ని ఆశ్రయించి వాటికి వడ్డీలు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజల యొక్క ఆర్థిక సామాజిక స్థితిలో మార్పు లేదన్నారు గ్రామాలలో వృత్తులు దెబ్బతిని వృత్తిదారులు రైతులకు గిట్టుబాటు ధర లేక పంటల్లో నష్టపోయి అప్పుల కురుకపోయి కూలీలుగా మారుతున్నారన్నారు సమస్యలన్నింటిపై సిపిఎం సర్వే నిర్వహించి భవిష్యత్తు పోరాట కార్తవ్యాలను రూపొందిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మారబోయిన నరసింహ వేముల నాగరాజు దొడ్డి బిక్షపతి కొమ్మిడి సత్తిరెడ్డి శంకరయ్య ముత్యాలు రవి నరసింహ జాంగిర్ బాలయ్య చిరంజీవి అంజయ్య దశరథ శోభ లక్ష్మి మహేష్ తదితరులు పాల్గొన్నారు



## పాపన్నపేట ఎంపీవోగా శ్రీశైలం బాధ్యతలు స్వీకరణ

ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 13) పాపన్నపేట మండల పంచాయతీ అధికారిగా ఎంపీవో శ్రీశైలం గురువారం బాధ్య తలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన గ్రూప్–2 ఫలితాల ద్వారా పోస్టింగ్ పొందిన ఆయనను జిల్లా కలెక్టర్ పాపన్నపేట ఎంపీవోగా నియమించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. నూతన అధికారి రాకతో మండల అభివృద్ధికి మరింత కృషి చేస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 14 నవంబర్ 2025

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్ తో వరంగల్ జిల్లా వ్యాప్తంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 13 నవంబర్ 2025. రైతులు పెట్టుబడులు పూర్తిగా పెట్టాక దిగుబడి వచ్చే సమయంలో తుఫాన్ ప్రభావంతో రైతులు తీవ్ర నష్టంలో ఉన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ వరంగల్ పర్యటన టీజీవో రైతులకు ఒరిగింది ఏమీ లేదు.వ్యవసాయ శాఖ అధికారుల పంట నష్ట సర్వే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల సూచన మేరకే నడుస్తుంది.నష్టపరిహారాన్ని ఎగ్గొట్టే విధానంగానే ప్రభుత్వ విధానం నడుస్తుంది.కలెక్టర్ స్పందించి పంట నష్ట పరిహార సర్వేను పొడిగించాలి.నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిరాష్ట్రంలో ప్రభుత్వ అసమర్థత పాలనపై ఖానాపురం మండలంలోనీ అశోక్ నగర్ గ్రామంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...,– ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ వల్ల వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.– వరంగల్ జిల్లాలో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న పత్తి పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయని, రైతుకు తీవ్ర నిరాశ కలిగిందని అన్నారు. – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన ఒక్క రైతును పరామర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు. – పర్యటన పూర్తిగా కాలక్షేపమే తప్ప రైతులకు, ఇండ్లు మునిగిన వారికి ఒరిగింది ఏమీలేదని మండిపడ్డారు.– పంటనష్టం పై వ్యవసాయ శాఖ అధికారుల సర్వే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల సూచన మేరకే నడుస్తుందని ఇది అధికారులకు మంచి పద్ధతి హెచ్చరించారు.– పార్టీలు మారితేనే పంట నష్ట సర్వేలో పేరు వస్తుందంటూ చిల్లర మాటలు మాట్లాడుతున్న అధికార పార్టీ నాయకును హెచ్చరించారు. – ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే నీవు ఆనాడు ఎమ్మెల్యేగా ఉండి రైతులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. రైతులను పట్టించుకోకుంటే ఆనాడు రైతుల నష్టాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని తీసుకువచ్చి రైతులకు అండగా నిలబడ్డ చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. –బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయాల్లో ఎలాంటి రాజకీయాలు లేకుండా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలకు అప్పజెప్పామని అన్నారు.– నేడు అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే అధికార పార్టీ చోటా, మోటా లీడర్లకు కొనుగోలు సెంటర్లను ఇస్తూ రైతులను దోచుకో తింటున్న ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు.– వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లో 50 వేల ఎకరాల్లో తుఫాన్ వల్ల నష్టం వాటిల్లితే వ్యవసాయ అధికారులు కేవలం పదివేల ఎకరాల్లో నష్టం జరిగిందని రిపోర్టు ఇవ్వడం ఎంతవరకు సమంజసం.. దీనిపై అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని మండిపడ్డారు.– రైతులకు పంట నష్టపరిహారం అందించండనీ బిఆర్ఎస్ పక్షాన పోరాడుతుంటే.. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇదేనా ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే తీరు అని అన్నారు.– రైతులకు అందించే పంట నష్టపరిహారం ముఖ్యమంత్రి ఇంట్లో నుండి ఇస్తున్నారా.. లేక అధికార పార్టీ నాయకుల ఇండ్ల నుండి ఇస్తున్నారా.. అని విమర్శించారు.– రైతులు పండించిన పంటలు ఒక దిక్కు యూరియా కొరతతో సగం నష్టం వాటిలతో నేడు తుఫాను వల్ల ఉన్న పంటలు పూర్తిగా సర్వనాశనం అయ్యాయని అన్నారు. – పంట మొదలు అయినప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల గణాంకాల ప్రకారం పంటలు పూర్తిగా దిగుబడి తగ్గి రైతుకు నష్టం వాటిలిందని అన్నారు. – దుబాయ్ శాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ గారు స్పందించి అధికార పక్షానికి ఏకపక్షంగా సాగుతున్న సర్వేలను రద్దు చేయాలని గ్రామ సభల ద్వారా సర్వేలు చేపట్టాలని డిమాండ్ చేశారు. – నేడు వానాకాలం సీజన్ కు మండలంలోని ఓ గ్రామంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీకి కొనుగోలు సంబంధించిన అన్ని అనుమతులు ఇచ్చి దాన్ని ఎందుకు రద్దు చేశారో కలెక్టర్ గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. – రైతులు లేని సంఘాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారని కొనుగోలు కేంద్రాల అనుమతులు ఇచ్చి తరుగు పేరుతో రైతు దగ్గర ధాన్యం దోచుకుని స్థానిక ఎమ్మెల్యే, మిల్లర్లు, కాంగ్రెస్ లీడర్లు వాటాలు పంచుకుంటున్నారని మండిపడ్డారు. – బోనస్ కాస్త బోగస్ అయిందని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బోనస్ అందించకుండా బక్వాస్ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.– గత సీజన్ పండించిన పంటలకే ఇంతవరకు బోనస్ ఇవ్వని ప్రభుత్వం మళ్లీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి వస్తున్న వారికి సిగ్గు ఉండాలని విమర్శించారు. – వర్షాల వల్ల పత్తి మొక్కజొన్న వరి రైతులు పూర్తిగా నష్టపోయారని చిల్లర రాజకీయాలు చేయకుండా నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. – గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సుమారు 60 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి రైతులకు నష్టపరిహారం రూపంలో అందించానని గుర్తు చేశారు. – కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు అధికారంలోకి వచ్చాక వీళ్ళ అసమర్ధతతో మూడు కోట్ల రూపాయల నష్టపరిహారం నిధులు వెనక్కి పోయాయని అన్నారు.– ఖానాపురం మండలంలో కొన్ని సెంటర్లలో మిల్లర్లు, అధికార కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు కుమ్మక్కై పొలాలు లేని వ్యక్తుల పేర్ల మీద వడ్లు పెట్టి ప్రభుత్వం, సివిల్ సప్లై ద్వారా కోట్ల రూపాయలు దండుకున్నారని దీనిపై త్వరలో నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని తెలిపారు. – తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులందరూ రైతు వేదికలో తమ పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్స్, తమ పొలాలకు సంబంధించిన పత్రాలు ఇవ్వాలని రైతులకు సూచించారు. – అధికారులు నష్టపరిహారం వివరాలు తీసుకొని పక్షంలో తమ గ్రామాల్లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులను సంప్రదించాలని.. ఎక్కడికక్కడ రైతు వేదికల ముందు రైతులతో కలిసి ధర్నా చేయడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని రైతులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, ఓ డి సి ఎం ఎస్ ఛైర్మెన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీపీ,మండల పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు,మాజీ ఎంపిటిసి లు,మాజీ సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు , యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# బీసీ రిజర్వేషన్లను పార్లమెంట్లో పెట్టాలని బీసీల ధర్మపోరాట దీక్ష



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఐబీ అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మపోరాట దీక్ష చేసినారు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు పూలమాల వేసి బీసీ జేఏసీ జిల్లా కుల సంఘాల నాయకులు సంగెపు ఎల్లయ్య, వైద్య భాస్కర్, రాజేశం గౌడ్, పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించినారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కో ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్,జాతీయబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీసీజేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ నిలకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిబంధనలకు అనుకూలంగా బీసీ రిజర్వేషన్లకు రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను తీసుకొని రావడం జరిగింది. కానీ కొంతమంది అగ్రకుల నాయకులు బీసీల రిజర్వేషన్లను సహించలేక తెలంగాణ హైకోర్టుకు పోవడం జరిగింది. కావున బీసీలకు రావలసిన రిజర్వేషన్లను అడ్డుకోవడం మూలంగా స్థానిక సంస్థలలో బీసీలకు రావాల్సిన 42 % రిజర్వేషన్ రాకుండా పోవడం వల్ల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మపోరాట దీక్షను చేయడం జరుగుతుంది. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్ పైన చిత్తశుద్ధిగా వ్యవహరించాలని, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం , ముఖ్యంగా ఎన్డీఏ ప్రభుత్వానికి పెద్దన్న పాత్ర పోషిస్తున్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి మద్దతుగా పార్లమెంటులో చట్ట సవరణ చేసి , 9 షెడ్యూల్లో పెట్టి బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లను అందించాలని బీసీ జేఏసీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బీసీ ప్రజలు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు బీసీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం , అఖిలపక్ష కమిటీని ఎన్డీఏ ప్రభుత్వం నడిపిస్తున్న బీసీ ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ దగ్గరికి తీసుకుపోవాలని బీసీ జేఏసీ కోరడం జరిగింది. దశాబ్దాల కాలంగా జరుగుతున్న బీసీ రిజర్వేషన్ పోరాటం తుది దశకు చేరిందని ఈ పోరాటాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తించాలని లేనిపక్షంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ప్రజలందరి చేత తెలంగాణ ఉద్యమ తరహాలో ఉద్యమాలను చేయడానికి బీసీ జేఏసీ సిద్ధంగా ఉందని పేర్కొనడం జరిగింది. ఈ బీసీల ధర్మ పోరాట దీక్షలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు కర్రే లచ్చన్న,కట్కోజుల రమణ,యాదబోయిన రాజన్న యాదవ్, సంగేపు ఎల్లన్న , వైద్య భాస్కర్, దేవసాని నాగరాజు, దుర్గం రాజేశం గౌడ్, ముదిగుంట కిష్టయ్య,కొండిల్ల శ్రీనివాస్, కుందారపు రవి, మార్త మారుతి, శ్రీనివాస్ గౌడ్, గుత్తుల రాంబాబు, ఆడెపు గణేష్,వేముల మల్లేష్ బీసీ జేఏసి మహిళా జిల్లా నాయకులు వనజ,లక్ష్మి, బీసీ స్టూడెంట్ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు పోటీ పరీక్షల ఉచిత కోచింగ్ క్యాంపు

జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 13) మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుపేద మరియు గ్రామీణ యువతకు వివిధ పోటీ పరీక్షల నిమిత్తం ప్రత్యేక ఉచిత కోచింగ్ క్యాంపు ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం, శిక్షణ మరియు మానసిక ప్రేరణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడినదని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కోచింగ్ క్యాంపులో అభ్యర్థులకు పోలీస్, ఆర్మీ, రైల్వే, బీఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఎస్ఐ, కానిస్టేబుల్ మరియు ఇతర ప్రభుత్వ రంగ పోటీ పరీక్షలకు అవసరమైన పాఠ్యబోధన, ఫిజికల్ ట్రైనింగ్, మాక్ టెస్టులు, కౌన్సెలింగ్ మరియు ప్రేరణాత్మక సదస్సులు నిర్వహించబడతాయి. అనుభవజ్ఞులైన పోలీసు అధికారులు, ట్రైనర్లు మరియు అతిథి లెక్చరర్లు ఈ కోచింగ్‌లో భాగంగా పాల్గొంటారని తెలిపారు.జిల్లాలోని గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. దరఖాస్తులు రేపటి నుండి ఈ నెల 19వ తేదీ వరకు స్వీకరించబడతాయని, ఎంపికైన అభ్యర్థుల కోసం శిక్షణ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం ఒక ఇన్స్ట్రక్టర్ గారి నిరంతర పర్యవేక్షణలో కొనసాగనుందని, అభ్యర్థులు క్రమశిక్షణ, కృషి మరియు పట్టుదలతో పాల్గొని తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ యువత అభివృద్ధికి మరియు సామాజిక సేవకు అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు.పోటీ పరీక్షల ద్వారా గ్రామీణ యువత ఎదుగుదలకు, ప్రభుత్వ సేవల్లో స్థానం సంపాదించడానికి ఈ కోచింగ్ క్యాంపు కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పేర్కొన్నారు.వివరాల కోసం సంప్రదించవలసిన నంబర్లు: 87125 29742, 78939 24601

## చొప్పకట్లపాలెం గ్రామంలో ఆటోను ఢీకొన్న ప్రైవేట్ స్కూల్ బస్....







ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్లు మండలం చోప్పకట్లపాలెం గ్రామంలో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. నిలిచి ఉన్న ఆటోను ఓ ప్రైవేటు స్కూల్ బస్ డి కొట్టడంతో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సులోని పిల్లలను సురక్షితంగా ఉన్నట్లు సమాచారం..

## సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి



కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్/13 తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్. సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి, కిసాన్ కఫాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మొండికుంట లో జరిగిన అశ్వాపురం మండలం కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు మూలంగా పత్తి పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండి మొక్కలు వేర్లు నీరు చిచ్చు పడి, ఆకులు రాలి, కాయలు నల్లబారి పంట దిగుబడి మూడవ వంతు కి పడిపోయింది అని అన్నారు.అరకోరగా రైతు చేతికి వచ్చిన పత్తి కూడా సిసిఐ కఠిన నిబంధనలు పెట్టి కొనుగోలు చేయడం లేదని అన్నారు, జిల్లాలో సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసిన ఆ కేంద్రాల వద్ద నిబంధన పేరుతో కొనుగోలు చేయడంలో లేదని ఆయన అన్నారు ప్రైవేటు ట్రేడర్స్ రైతుల బలహీనతను ఆసరా చేసుకొని చాలా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ తీసుకువచ్చి, కఠిన నిబంధనలు విధించి పత్తి రైతులను గోస పెడుతున్నారని అన్నారు, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి అగచాట్లు పడుతున్నారు అని అన్నారు, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు, తేమశాతం 8-12 శాతం నిబంధనలు , ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన, నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 పత్తి రైతులకు అందించాలని కోరారు.వ్యవసాయ మార్కెట్ల ఆవరణం లో సిసిఐ పత్తి కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ప్రభుత్వ , ప్రైవేటు ట్రెండింగ్ ఒకే చోట అందుబాటులో ఉంటుంది అని అన్నారు, జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు ఉండటం వల్ల అక్కడ కొనుగోలు చేయని పత్తి దిరిగి వ్యవసాయ మార్కెట్ కి తీసుకొని వెళ్ళి విక్రయం చేయాలంటే ఆర్థిక నష్టం తోపాటు అనేక వ్యయప్రయాసలు కి గురివుతున్నారు అని అన్నారు, పత్తి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు జిల్లా లో 2,27,000 ఎకరాల పత్తి సాగు చేసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని దిగుబడి తగ్గి ధర పడిపోయి వందల కోట్ల రూపాయలు జిల్లా రైతులకు నష్టం వాటిల్లింది అని అన్నారు, పత్తి రైతులు సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కార్యదర్శి సాంబశివరావు వెంకన్న రాములు అశోక్ రెడ్డి మోహన్ రెడ్డి రాఘవులు వెంకటరమణ దండి రాములు తదితరులు పాల్గొన్నారు

## క్వాలిటీతోనే సంస్థ ప్రగతి



ఏరియా జిఎం ఎం. షాలేం రాజుప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 13/ కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 'బొగ్గు నాణ్యతా వారోత్సవాలు-2025' కొత్తగూడెం ఏరియాలో గురువారం నవంబర్ 13, 2025 ఘనంగా ప్రారంభమయ్యాయి. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (జిఎం) ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా హాజరై, ఉదయం 9:30 గంటలకు జిఎం కార్యాలయం వద్ద ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ వారోత్సవాలు 2025 నవంబర్ 13 నుండి 19 నవంబర్ 2025 వరకు సింగరేణి సంస్థ వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిఎం ఎం. షాలేం రాజు నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించారు దేశ ఆర్థిక ప్రగతిలో సింగరేణి పాత్ర - జిఎం సందేశంసభనుద్దేశించి జిఎం షాలేం రాజు మాట్లాడుతూ... సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ నాయకత్వంలో సింగరేణి సంస్థ గత 135 సంవత్సరాలుగా దక్షిణ భారతదేశంలో అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా నిలిచిందన్నారు. దేశంలోని ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు న్యాయమైన బొగ్గును సరఫరా చేస్తూ, దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని కొనియాడారు.ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో సింగరేణి సంస్థ తీవ్రమైన పోటీని ఎదుర్కొంటుందని, ఈ పోటీని తట్టుకోవాలంటే ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా నాణ్యతా ప్రమాణాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని జిఎం సూచించారు. సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో మట్టి, రాయిని వేరు చేసి, నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని పిలుపునిచ్చారు. వినియోగదారుల సంతృప్తి మేరకు కృషి చేయడం ద్వారా సంస్థ పురోభివృద్ధికి, గౌరవ మర్యాదలు పెరిగేలా దోహదపడాలని సూచించారు.అదేవిధంగా, ఉద్యోగులు పనిలో నాణ్యతతో పాటు సమయపాలన పాటించాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలోనూ ఆయా మేనేజర్లు, అధిపతులు నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగులందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ చేయించారు. జిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్వాలిటీ ఎస్.ఓ.ఎం కే. సత్యనారాయణ రాజు ఉద్యోగులందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ ప్రారంభోత్సవంలో జిఎం తో పాటు ఏఐటియూసీ బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి గౌస్, ఎస్ఓటు జిఎం జి. వి. కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, క్వాలిటీ ఎస్.ఓ.ఎం కే. సత్యనారాయణ రాజు, ఇతర విభాగాధిపతులు, శాఖాధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు తెలుగుదేశం పార్టీ నాయకులు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామం లో తేదీ 13 గురువారం రోజున టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్ గారి కూతురు వివాహ మహోత్సవమునకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జ్ చౌటుప్పల మండల అధ్యక్షులు శ్రీ బడుగు లక్ష్మయ్య గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకటేశం గారు అనంతరం మాట్లాడుతూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో దంపత జీవితం ఆనందంగా కొనసాగాలని పిల్లాపాపలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చౌటుప్పల్ మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకర జంగయ్య గౌడ్ ,మండల ప్రచార కార్యదర్శి కృష్ణ తేజ,అల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, నాంపల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మంగిమహేష్, అధ్యక్షులు బోదుల గణేష్ , సాయి తెలుగుదేశం పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.


## ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ సోదరులకుతీవ్రఅన్యాయం



సొసైటీ హక్కులు పునరుద్ధరించాలని డిమాండ్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్/13 పినపాక గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి మల్లేష్ గౌడ్ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా తాడిచెట్టు ఆధారంగా జీవనోపాధి కొనసాగిస్తున్న గౌడ సోదరులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 170 యాక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత గౌడ సోదరులు తమ సొసైటీ హక్కులను కోల్పోయి, ప్రభుత్వ సబ్సిడీలు మరియు ప్రమాద బీమా 50 సంవత్సరాలు నిండినటువంటి గౌడులకు పెన్షన్ వంటి ప్రయోజనాల నుండి దూరమయ్యారని గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గౌడ సోదరులు తాడిచెట్టు పైనే తమ జీవనాధారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, చెట్టు పైనుండి పడిపోయి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి వికలాంగులుగా మారిన వారికి ప్రభుత్వ నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదని వారు తెలిపారు. సేఫ్టీ కిట్లు మాత్రమే కొంతమందికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు ఏజెన్సీ ప్రాంతంలోని గీతా కార్మికుల గౌడ సొసైటీలు లేనందున ప్రమాద బీమా నిధుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బార్‌షాప్ టెండర్లలో గౌడ సోదరులకు 15 శాతం కేటాయించినప్పటికీ, ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు బార్ షాపులకు టెండర్లు వేసే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేసారు ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు కూడా బార్ షాప్ టెండర్లను అవకాశం కల్పించాలని గౌడ సోదరులు కోరుతున్నారు "ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ సోదరులకు న్యాయం జరగాలంటే సొసైటీ హక్కులు పునరుద్ధరించాలి, ప్రమాద బీమాకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి," అని కొంపెల్లి మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కోరారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు





ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ గారి ముఖ్య అనుచరులు వీణవంక మాజీ సింగల్ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి కూతురు డా,,సుప్రియ - డా,,ఆదిత్య కిషోర్ గార్ల వివాహం బుధవారం కరీంనగర్ లోని కొండ సత్యలక్ష్మి గార్డెన్ లో జరిగింది. మరియు జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు పెరవేన రమేష్ గారి కుమారుడు అఖిల్ - దివ్య గార్ల వివాహం జమ్మికుంట లోని యంపిఆర్ గార్డెన్ లో జరిగింది.ఈ నూతన వధూవరులను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,ఇల్లందకుంట మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఈటల రాజేందర్ గారి పిఎ ఎదులాపురం నరేందర్,,బీజేపీ నాయకులు కొమ్ము అశోక్,బొంతల అమరేందర్ తదితరులు ఆశీర్వదించారు.



## వెంకటేశ్వరస్వామిసన్నిధిలో మార్కెట్ కమిటీవైస్‌చైర్మన్‌సిహెచ్‌యాదయ్య.!

(ప్రజాగొంతుక, ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో ఉన్న అమీర్‌పెట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య లతో పాటుగా మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పూజారి ప్రేమ్ శర్మ పంతులు,తదిరులు పాల్గొన్నారు...

## గంజాయి పట్టివేత



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సిఐ శ్రీనివాస్వరంగల్ టాస్క్ ఫోర్స్ మరియు నెక్కొండ ఎస్సై మహేందర్ వారి బృందం పక్క సమాచారం మేరకు నెక్కొండ బస్టాండ్ లో గంజాయి సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో బస్టాండ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని చూసి పోలీసులు వారిని వెంబడించగా పారిపోవడానికి ప్రయత్నించగ వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని విచారించగా కంపల్లి రామకృష్ణ 47 సెంట్రింగ్ వర్కు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రావూరి వెంకటేష్ 32, కూలి పని వీరిద్దరూ కలిసి వేరే ప్రాంతాల నుండి గంజాయిని తక్కువ ధరకు తెచ్చి ఎక్కువ లాభాలకు అమ్ముతూ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో పాల్వంచ నుంచి వరంగల్ లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్టు విచారణలో ఒప్పుకున్నారని తెలిపారువారిని చెక్ చేయగా, వారి వద్ద నుంచి 4,5%ఎస్త్ర% గంజాయి, సుమారు 2,25,000/ విలువైన గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఇద్దరు వ్యక్తులను మరియు ఒక సెల్ ఫోన్ సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి, అరెస్ట్ చేసినామని నెక్కొండ సిఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం14నవంబర్2025

# బీసీలకు 42 % రిజర్వేషన్ల సాధనకై

బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్షలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, కోరుతూ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో జిల్లా బిసి జెఏసి కోఆర్డినేటర్ చల్లమల్ల నర్సింహ ఆధ్వర్యంలో గురువారం బీసీల ధర్మ పోరాట దీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ జెఏసి జిల్లా కోఆర్డినేటర్ చలమల్ల నర్సింహ, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, గ్రంథాలయం మాజీ జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, బీసీ కుల సంఘల నాయకులు మాట్లాడుతూ జనాభా లో 60 శాతం ఉన్న బీసీ లను గత 80 సంవత్సరాల స్వాతంత్ర ములో అన్ని రాజకీయ పార్టీలు బీసీల ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఓట్లు వేసే యంత్రాలు లాగా చూస్తున్నారే తప్ప వారి సంక్షేమం కానీ అభివృద్ధికై కానీ ఏ ఒక్క పార్టీ కూడా ఇప్పటివరకు కృషి చేయలేదని, ఇప్పటికైనా పార్టీలకతీతంగా జెండాలు పక్కన పెట్టి అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు, అన్ని బీసీ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, ఏకమై పెద్ద ఎత్తున పోరాటాలు చేసి 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా వచ్చేవరకు కేంద్ర రాష్ట్రప్రభుత్వల పై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించుకుంటామని అన్నారు. ఈ ఉద్య మం ఇంతటితో ఆగదు రిజర్వేషన్లు ఇచ్చేవరకు మరో తెలంగాణ ఉద్యమ లాగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి అఖిలపక్ష నాయకులని ఢిల్లీకి ప్రధాని వద్దకు తీసుకెళ్లి పార్లమెంటులో బీసీ బిల్లుని పెట్టమని ఒప్పించాలని అనీ అదే విధంగా కాంగ్రెస్ తెలంగాణలో ఎన్నికల ముందు ఇచ్చిన42% రిజర్వేషన్లు అమలుకై కేంద్రంలో ఉన్న ఇండియా కూటమిని కలిసి వారిని కూడా బిల్లుకు మద్దతు తెలుపమని ఒప్పించి ఈ పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసి 9 షెడ్యూల్లో పెట్టించాలని అన్నారు. ఇలా కాకుండా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా 42 శాతం ఇచ్చి ఎన్నికలకు పోతామంటే ఊరుకునేది లేదని బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను కలుపుకొని 48 గంటల రాష్ట్ర బందును ప్రకటిస్తామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు మట్టిపల్లి సైదులు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమశంకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి బండారి డేవిడ్ కుమార్, టి యు డబ్ల్యూ జె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ,బయ్య మల్లికార్జున్, జైగౌడ్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, నార బోయిన వెంకట్ యాదవ్, రేణి కుంట్ల నరేందర్, కందాల భాస్కర్, జెల్లి సత్యనారాయణ సలిగంటి నాగయ్య, గిలకత్తుల నాగమణి, అమరవాది శ్రావణి,ఆకుల లవకుశ, నేరెళ్ల మధు, కోడి లింగ యాదవ్ కోడిదల రాంబాబు, దాసరి దేవయ్య, కొండగడపల సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు అందరికీ న్యాయం: కేఎల్ఆర్



రేపటి జూబ్లీహిల్స్ 'ఫలితం– విజయం" కాంగ్రెస్ దే ప్రచారం చేసిన మహేశ్వరం నియోజకవర్గ సేనకు ధన్యవాదాలు (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు అధైర్యపడొద్దని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కేఎల్ఆర్ స్పందించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం చేయకున్నా... ఫోన్ నంబర్ తప్పుగా ఇచ్చినా.. ఆధార్ కార్డ్ అప్ డేట్ లేకున్నా... ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చే డబ్బులు జమ కావటం లేదని తెలిపారు. సంబంధిత హౌసింగ్ అధికారులతో ఆయన మాట్లాడారు. కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ను గుర్తించి పేదలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ కాంగ్రెస్ హయాంలోనే పక్కా ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు లక్ష్మారెడ్డి.జూబ్లీహిల్స్ హస్తనిదే: కేఎల్ఆర్రేపు జరిగే ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి హయాంలో దాదాపు 70శాతానికి పైగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయన్నారు.



# మర్రిగూడ మండలంలో,ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ డి ఎ, పి డి శేఖర్ రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన ధాన్యం వివరాలను తప్పక రికార్డులో నమోదు చేయాలని సిబ్బందికి కిలోల కు రూ:లు45 చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి వెంకటేశ్వర్లు, పద్మ, రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై పార్టీలకు చిత్తశుద్ధి లేదు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల్ జిల్లా గురువారం బాయ్స్ హై స్కూల్ మైదానంలో చాయ్ పే చర్చ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు అమలు కావాలంటే అన్ని పార్టీలు చిత్తశుద్ధితో పనిచేస్తేనే సాధ్యమవుతాయని తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితేనే తప్ప బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలని లేనిపక్షంలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందన్నారు.వివిధ కుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ బీసీ భావజాలాన్ని నియోజకవర్గాలకు మండలాలకు గ్రామస్థాయికి విస్తరించినప్పుడే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని మన ఓటు మనకే వేసుకుని బీసీలను అత్యధిక మందిని చట్టసభల్లోకి పంపేందుకు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కర్రే లచ్చన్న సీనియర్ అడ్వకేట్ బిసి జిల్లా నాయకులు. కరుణ శ్రీధర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు. రంగు రాజేశం సామాజిక న్యాయవేదిక కన్వీనర్. కనుకుంట్ల మల్లన్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. కామిల్ల జయ రావు సామాజిక ఉద్యమ నాయకులు.రిటైర్డ్ ఎం ఈ ఓ దుర్గం రాజేశం గౌడ్. బీసీ సమాజ్ జిల్లా నాయకులు. వైద్య భాస్కర్. పొట్టాల మల్లేష్.ఏదునూరి రమేష్. మంచెర్ల సదానందం.వెన్నంపల్లి రవీందర్ .నులిగొండ ప్రకాష్. చల్ల విజయ్ కుమార్. తాటిపాముల సమ్మయ్య. చంద్రగిరి శంకర్. దీటి సతీష్. నీరేటి రాజన్న. రాపోలు సంతోష్.బీసీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలలో అమరవాయి విద్యార్థి ప్రభంజనం.




–సద్దలోనిపల్లి గ్రామానికి పాఠశాల కు మంచి పేరు ప్రతిష్టలు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్నారు.టీ షార్ట్ మరియు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ( టీఎస్ జిహెచ్ఎంఏ ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలలో కె.కేశవర్ధన్, 10 వ తరగతి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమరవాయి, మల్దకల్(మం), జోగులాంబ గద్వాల జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించ టం జరిగింది. ఈ బహుమతిని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీధర్ బాబు గారు, టీ షర్ట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి గారు, టీఎస్ జిహెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు రాజ గంగారెడ్డి గారు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ గిరిధర్ గారు అందజేయడం జరిగింది ఈ ఉపన్యాస కార్యక్రమంలో 33 జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. టీ– షర్ట్ లైవ్ కార్యక్రమంలో అద్భుతమైన వాగ్ధాటితో, అనర్గళంగా ప్రసంగించి జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో వినిపించేలా చేసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన కేశవర్ధన్ ను, జిల్లా విద్యా శాఖాధికారి విజయలక్ష్మి గారు,పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీ నరేష్ గారు మరియు అతన్ని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు అనిత,విష్ణు,ధనుంజయ్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందిం చడం జరిగింది.



# పోలీసుల యొక్క విపరీత ధోరణి

## హేయనియం మణుగూరు, మండలంలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజా గుంతకల్ న్యూస్ నవంబర్/ 13.. 12.11.2015 నిర్మల్ జిల్లా నిర్మల్ కోర్టు నందు జరిగినటువంటి దుర్ఘటన న్యాయవాది వాహనంపై పోలీసుల యొక్క విపరీత ధోరణి హేయనియం. కక్షిధారుని కోర్టులో ప్రవేశపెట్టే తన వృత్తి ధర్మంలో విధులను ఆటంక పరిచి,యూనిఫాం ను చూసుకొని న్యాయవాది వాహనాన్ని ధ్వంసం చేసి, భయానక వాతావరణం సృష్టించి, చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే, దురుసుగా ప్రవర్తించి, పోలీసులను ప్రశ్నించిన న్యాయవాదిని తీవ్రంగా అవమానపరిచిన పోలీసులపై చట్ట పరమైన చర్యలు చేపట్టాల్సిందిగా మణుగూరు బార్ అసోసియేషన్ తరుపున న్యాయవాది పి. అనిల్ కు సంఘీభావం తెలుపుతూ, నేడు కోర్టు విధుల నుండి దూరంగా ఉంటూ, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ, న్యాయవాదులు పాల్గొన్నారు.



# కోళ్లపడకల్‌లో చాకలి సత్యమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్లపడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకలి రాములు తల్లి చాకలి సత్యమ్మ (వయసు 72) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం కన్నుమూశారు.సత్యమ్మ మరణవార్త తెలిసి కోళ్లపడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.10,000 అందజేశారు. భవిష్యత్‌లో కూడా సత్యమ్మ కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహ, గ్రామ ఉపాధ్యక్షులు జలా కృష్ణ,సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ,చేపంగి జంగయ్య,యూత్ అధ్యక్షులు కట్టెల రాజశేఖర్,మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,మండల సేవదళ్ అధ్యక్షులు చేపంగి మల్లేష్,కాంటెస్టెడ్ ఎంపీటీసీ చేపంగి ప్రవీణ్,మాజీ వార్డు సభ్యులు చేపంగి జంగయ్య,ఎన్.శ్రీనివాస్,యూత్ కార్యదర్శి కడిగాళ్ల శేఖర్,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం

–కందాడి జ్యోత్స్న శివారెడ్డికుత్బుల్లాపూర్ నవంబర్ 13 ( ప్రజా గొంతుక )తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి గురువారం దూలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యా ప్రమాణాలు విద్యార్థుల అభివృద్ధి పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను సమీక్షించారు.ఈ సందర్భంగా జ్యోత్స్న శివారెడ్డి పాఠశాలల్లోని తరగతి గదులు, వంటగది సౌకర్యాలు, పారిశుధ్య వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు మధ్యాహ్న భోజన పౌష్టిక ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేసి సిబ్బందితో భోజన వంట విధానాలపై చర్చించారు.తరగతి గదుల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాస స్థాయి, బోధన పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలు విని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తగిన సూచనలు ఇచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల హాజరు పాఠ్యపుస్తకాల వినియోగం పాఠశాల నిర్వహణపై సమీక్ష జరిపారు. పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, డిజిటల్ విద్యా వసతులపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ పర్యటనలో విద్యా శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అయ్యప్ప స్వాములసన్నిధాన పనులు పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కొత్వాల్ చెరువు తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్వాల్ చెరువు కట్టపై గతంలో ఇంద్రారెడ్డి ట్రస్ట్ ద్వారా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నిర్మించిన పరమేశ్వరుని 40 అడుగుల భారీ విగ్రహం పక్కన అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం నూతనంగా నిర్మిస్తున్న సన్నిధాన నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డిసబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- వీలైనంత త్వరగా సన్నిధాన పనులు పూర్తి చేసి స్వాములకు అందివ్వాలని మాలదారణ సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోడీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం సుధాకర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ , వద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి

## ఆర్జిత సేవల పెంచిన రెట్లను తగ్గించాలి

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం మంత్రి కొండగట్టు అంజన్న అర్జిత సేవల పెంచిన రేట్ల విషయం కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి చెప్పగానే దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడారు. దేవాలయాల్లో దర్శనం నుండి దేవుడి సేవ వరకు, దేవాలయ ప్రాంగణంలో పార్కింగ్ దగ్గరి నుండి ప్రసాదం వరకు అన్నింటిని ఆదాయ మార్గాలుగా మార్చిన దేవాదాయ శాఖ.. దైవ క్షేత్రాలను ఆదాయ వనరులుగా మార్చివేసింది. దైవ దర్శనం కోసం వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడం మీద స్పృహ ఉండదు కానీ భక్తుల మీద భారం మోపి, డబ్బులు దండుకోవడానికి మాత్రం రకరకాల మార్గాలను అన్వేషిస్తుంది. తాజాగా కొండగట్టు అంజన్న దేవాలయంలో ఆర్జిత సేవల రుసుములను దాదాపు రెట్టింపు చేస్తూ దేవాదాయ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాను అని అన్నారు. ఇదే అంశంపై దేవాదాయ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన కరీంనగర్ ఎం. పి బండి సంజయ్ కుమార్. కొండగట్టులో సౌకర్యాల లేమి, భక్తులకు కలుగుతున్న ఇబ్బందులపై దృష్టి పెట్టకుండా, రుసుములు పెంచడం ఏంటని ప్రశ్నించడం జరిగింది. కొండగట్టు క్షేత్రానికి వచ్చే భక్తుల నుండి అడ్డగోలుగా రుసుములను పెంచడం కాదు, అంజన్న దర్శనానికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించడం జరిగింది. తక్షణమే ఆర్జిత సేవల రుసుములను తగ్గించాలని దేవాదాయ శాఖ అధికారులను డిమాండ్ చేసిన కేంద్ర మంత్రి సంజయ్ కుమార్.

# జూబ్లీహిల్స్ గడ్డ ౨-నవీన్ అన్న అడ్డా సిహెచ్ యాదయ్య

జూబ్లీహిల్స్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండా నవీన్ యాదవ్ విజయమే లక్ష్యం-సిహెచ్ యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:)జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరనుంది అని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. ఈరోజు



కాబోయే ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు,యాదయ్య మాట్లాడుతూ:-జూబ్లీహిల్స్‌లో 282 బూత్ పరిధిలో పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించామని,యువ నాయకుడు నవీన్ యాదవ్ విజయం నిర్ధారితమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎర్ర నవీన్ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ,ఇతర కార్యకర్తలు,కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన డీఎంహెచ్ఓ

గద్వాల: గద్వాల జిల్లా ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ జె. సంధ్యా కిరణమై పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ వైద్య అధికారిని అభినందిస్తూ, జోగులాంబ గద్వాల జిల్లాను అన్ని పారామీటర్స్ లో ముందు ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య అధికారికి సూచించారు.

# సూర్య స్లీప్ స్టోర్ ను ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


చౌటుప్పల్,:( ప్రజా గొంతుక న్యూస్)చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కంతమహేశ్వర కాలనీ లో నిర్వహకుడు పొలగోని వెంకటేష్ ఏర్పాటు చేసిన నూతన సూర్య స్లీప్ స్టోర్ ను గురువారం నాడు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చేతులమీదగా ప్రారంభించారు. ఈ సందర్బంగా శాసన సభ్యులు రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతు యువత స్వశక్తితో ఎదగాలని అన్నారు. నిర్వాహకులు అన్ని ఇంటి సంబందించిన బెడ్స్ హోల్ సెల్ ధరలకే 40 శాతం డిస్కౌంట్ తో లభించును అని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నర్సింహా, మాజీ వార్డు కౌన్సిలర్ సందగళ్ల విజయ-సతీష్,బొంగు జంగయ్య, బత్తుల విప్లవ్ కుమార్,మొగుదాల రమేష్ లగ్గాని వెంకటేష్, షేక్ జావిద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ క్యాంపు కార్యాలయంలో మరోమారు కంటి పరీక్షలు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీలో చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో



కంటి పరీక్షలు చేయించుకోలేని వారికి మరల గురువారం రోజు చౌటుప్పల్ లోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. వ్యవసాయ పనుల దృష్ట్యా, వ్యక్తిగత కారణాల వల్లమున్సిపాలిటీలో మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలకు హాజరు కాని వారికి కంటి పరీక్షలు చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలు చౌటుప్పల్ పట్టణంలోని పలు వార్డుల నుండి క్యాంపు కార్యాలయానికితరలివచ్చారు. 47 మంది కి డాక్టర్లు కంటి పరీక్షలు నర్వహించగా వారిలో 29 మంది ఆపరేషన్ కు ఎంపికయ్యారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిలో అనారోగ్య కారణాల వల్ల 3 గ్గురు వ్యక్తిగత కారణాల వల్ల మరో 5 గురు వెళ్లలేకపోయారు. మిగిలిన 19 మంది ని కంటి ఆపరేషన్ల కోసం వెంటనే హైదరాబాద్ కి తరలించారు.



# ప్రధానోపాధ్యాయులకు అత్యవసర సమావేశం

గండీడ్ నవంబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల మీటింగ్ లో స్థానిక ఎంఈఓ రుద్రారం జనార్ధన్ మాట్లాడుతూ యు డైస్ మరియు అపార్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అదేవిధంగా పార్ట్ 2 బుక్స్ ఎంట్రీ సి సి హెచ్ డీటెయిల్స్ కూడా ఎంట్రీ చేయాలని చెప్పడం జరిగింది సమావేశానికి మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, దేవేందర్ రెడ్డి.

ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 13) శ్రీ ఏడుపాయల దేవస్థానం ప్రధాన అర్చకులు రావికోటి శంకర్ శర్మ కుమార్తె సారిక వివాహం పార్థుతో మెదక్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు సోములు,నాయకులు గంగా రెడ్డి, కాశినాథ్ రావు,అంటోని, శంకర్ గుప్తా,రఘురామ్, వివిధ మండలాలు నాయకులు తదితరులు ఉన్నారు.



# ఏసీబీ వలలో ఆదిబాట్ల టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రూ.75 వేల లంచం స్వీకరిస్తూ పట్టుబాటు

ఇల్లు పర్మిషన్ కోసం లంచం.. ఏసీబీ దాడులతో బయటపడిన అవినీతి. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:)రంగారెడ్డి జిల్లా ఆదిబాట్ల మున్సిపాలిటీలో అవినీతి వ్యతిరేక శాఖ (ఏసీబీ) అధికారులు ఈ రోజు సోదాలు నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్,అసిస్టెంట్ వంశీ ఇల్లు పర్మిషన్ విషయంలో ఆనంద్ అనే వ్యక్తి నుండి రూ.75,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు మున్సిపల్ ఆఫీస్‌లో సడెన్ రైడింగ్ చేసి సాక్ష్యాధారాలతో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ఆదిబాట్ల మున్సిపాలిటీలో కలకలం రేగింది. మరింత విచారణ జరుగుతోందని ఏసీబీ అధికారులు తెలిపారు



# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం. చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగౌని అంజయ్య గౌడ్,మాజీ ఎంపీపీ వెలుగ సుజాత రాజశేఖర్ రెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, గుండు మల్లయ్య గౌడ్,శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయ ఛైర్మన్ వరకాంతం జంగారెడ్డి,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, సురుగు శ్రీను మొగుదల రమేష్ గౌడ్ అర్ధ వెంకటరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం14నవంబర్2025

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ .



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం తమ్ముడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొట్టం రమేష్ యాదవ్ కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమం మాల్ పట్టణంలోని శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగింది, ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ హాజరై నూతన వధూవరులు అనూష - అరవింద్ యాదవ్ లను ఆశీర్వదించడం జరిగింది, వారితోపాటు మర్రిగూడ మాజీ ఎంపీపీ మెందు మోహన్ రెడ్డి , చిట్యాల యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో జోరుగా లిక్కర్.



సిండికేట్ గా ఏర్పడి కోట్ల రూపాయలు దోపిడీ.ఇటువైపు చూడని ఎక్సైజ్ శాఖ.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ, మందుబాబులు తస్మాత్ జాగ్రత్త ఆదమరిస్తే అంతే సంగతులు. మండలంలో జోరుగా కల్తీ లిక్కర్ తాండవిస్తోంది. ఎక్కడపడితే అక్కడ ప్రజల జీవితాలతో చెలగాడమాడుతున్నారు ఈ కేటుగాళ్లు. మండలంలో ఇష్టం వచ్చినట్టు బెల్టు షాపులకు పర్మిషన్ ఇచ్చి వైన్ షాపులో దొరకని మద్యం బెల్టు షాపులకి సప్లై చేస్తూ దీపం ఉండగానే ఇల్లు చక్కబెడుతూ లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు.మందుబాబులు మద్యాన్ని సేవిస్తూ మెల్ల మెల్లగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రి పాలవుతున్నారు. వైన్స్ టెండర్ దక్కించుకుంటే చాలు కోటి రూపాయలు మీ సొత్తు అయినట్టే. నిజమైన నిక్కసి మద్యం అమ్మకాలు జరిపితే ఈ కోటి రూపాయలు ఎందుకు ఇవ్వాలి.? ఇలా ప్రజల జీవితాలతో చెలగాటమాడే లిక్కర్ మాఫియా యజమానులకు ప్రభుత్వం సరైన బుద్ధి చెప్పాలని పరువులు డిమాండ్ చేస్తున్నారు. అసలు లాభాలే లేవంటూ బుకాయించే వైన్ షాప్ యజమానులు వైన్స్ టెండర్ దక్కించుకున్న వ్యక్తి దగ్గరికి వెళ్లి కోట్ల రూపాయలు ఆఫర్ చేస్తుండడంలో ఆంతర్యం ఏంటని మందుబాబులు గుర్తించనంత కాలం కల్తీ లిక్కర్ మాఫియా మండలాన్ని ఏలుతూనే ఉంటది. మద్యం దుకాణాల్లో దొరకని బ్రాండ్లు బెల్ట్ షాపులకు ఎలా సప్లై అవుతుంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ లిక్కర్ కల్తీ రాజులను మందు బాబులే సరైన బుద్ధి చెప్పాలంటున్నారు మేధావి వర్గం. వైన్స్ దుకాణాలు దక్కించుకున్న యజమానులు సిండికేట్ గా మారి కల్తీ లిక్కర్ వ్యాపారానికి తెర లేపుతూ కోట్ల రూపాయలకు పడగలెత్తుతున్నారు. ఇప్పటికైనా అలర్ట్ అయి కల్తీ మద్యానికి దూరంగా ఉందాం.

## నీళ్లు లేక ఇబ్బందులు అధికారులు నిర్లక్ష్యంపై ఆవేదన



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల పరిధిలోని మూడవ వార్డు కాలనీవాసులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ పంపు గత 5 రోజులుగా పని చేయకపోవడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీళ్లు రాకపోవడంతో ప్రజలు దూర ప్రాంతాల నుంచి తాగునీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఉన్న పంపు చెడిపోయి 5 రోజులైనా అధికారులు స్పందించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. వెంటనే గ్రామపంచాయతీ అధికారులు, నీటి శాఖ సిబ్బంది తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైతే కొత్త మోటారు ఏర్పాటు చేసి, పైపులైన్ మరమ్మతులు చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు. తాగునీరు వంటి ప్రాథమిక అవసరంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం అధ్యక్షులు మామిడి అశోక్ చే స్కూల్ బ్యాగులు పంపిణి

ప్రజా గొంతుక/ కేసముద్రం /నవంబర్ /13 ఇనుగుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల చదువుతున్న అయ్యగారిపల్లి విద్యార్థుల కి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ సహకారంతో ఏర్పాటు చేసిన %ఎష్ట్రశీశ్రీ ఝుస్త్రం% అయ్యగారిపల్లి బొడ్రాయి సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో విద్యార్థులకి ఇవ్వడం జరిగింది కార్యక్రమములో లయన్స్ క్లబ్ %్రూూూ%జోనల్ చైర్మన్ చిర్ర యాకాంతం గౌడ్ అయ్యగారిపల్లి మాజీ సర్పంచ్ మామిడి శోభన్ మాజీ ఎంపీటీసీ మంజుల మంగ్యా నాయక్ ఇనుగుర్తి మాజీ ఉప సర్పంచ్ జి దేవేందర్ మలిశెట్టి శోభన్ శ్రీరామ్ వీరేంద్ర మామిడి సోమశేఖర్ సురేష్ హర్షవర్ధన్ పాల్గొన్నారు

## బీసీల ధర్మ పోరాట దీక్ష ను ప్రారంభించిన సోదా రామకృష్ణ



ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల నవంబర్ 13 :హనుమకొండ జిల్లా పరకాల పట్టణం లోని బస్టాండ్ కూడలి వద్ద బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పరకాల ఆధ్వర్యంలో "బీసీల ధర్మ పోరాట దీక్ష" కార్యక్రమాన్ని ఆల్ ఇండియా వాల్మీకి యూత్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోదా రామకృష్ణ ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారంగా కుల గణన చేసి బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి హామీ, రాజకీయాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూ శాసనసభలో తీర్మానం చేసి ఆమోదం నిమిత్తమై గవర్నర్ కు పంపగా గవర్నర్ అట్టి బిల్లును పెండింగ్ పెట్టి కాలయాపన చేసిన కూడా మరి ఒక ఛాలెంజిగా తీసుకొని జీవో విడుదల చేయడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావలసిన హక్కు మరి రిజర్వేషన్లకు ఆ చట్టాన్ని ఉక్కు కవచం లెక్క చేయాలంటే పార్లమెంటులో ఈ శీతాకాల సమావేశాల్లోనే నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న బీసీ బిడ్డలకు అందరికి కూడా విద్య, ఉద్యోగ హామీ రాజకీయాలలో అన్ని ప్రభుత్వ పథకాలలో 42 శాతం ఇచ్చేలా పార్లమెంట్ లో శీతాకాల సమావేశాల్లోనే బిల్లు పెట్టి మరి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ %దీజ% సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఆముదాలపెల్లి మల్లేష్ గౌడ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పద్మశాలి సంఘం నాయకులు పోరండ్ల సంతోష్, సమన్వయ కమిటీ సభ్యులు ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, సీతారాంపూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు నల్లెల్ల అనిల్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోడెల శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు బండి సదానందం గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు మార్కర్ రఘుపతి గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు మాదాసి రామ్మూర్తి, వడ్ల సంఘం నాయకులు బాలాజీ స్వామి, కామరెడ్డి పల్లె బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోడెల సతీష్, ముదిరాజ్ సంఘం నాయకులు దామ అనిల్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొమ్మాటి సతీష్,రాయపర్తి శ్రీధర్, బిసి జాయింట్ రియాక్షన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిశీలన



ప్రజాగొంతుక (పాపన్నపేట, నవంబర్ 13) రైతు సేవా సహకార సంఘం పరిధి లోని కొత్తపల్లి,ఎల్లాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మెదక్ జిల్లా సహకార శాఖ అధికారి కరుణాకర్,అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ సందర్శించి వరి ధాన్యాన్ని వెను వెంటనే రైస్ మిల్లు కు తరలించాలని సంఘం సిబ్బందిని,కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలను ఆదేశించారు. ఈసందర్భంగా సంఘం సీఈవో వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.







## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోచౌటుప్పల్ లో గ్రామీణ కుటుంబ సర్వే

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఎం కమిటీ పిలుపు లో భాగంగా చౌటుప్పల్ మండలం లోని చిన్న కొండూరు, మందుల గూడెం ,కుంట్ల గూడెం, పంతంగి ,గ్రామాల్లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ,ఎండి పాషా ,గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఆధ్వర్యంలో గ్రామాల్లో కుటుంబాల గ్రామీణ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటికి సిపిఎం పార్టీ కార్యకర్తలు వెళ్లి కుటుంబంలో ఉన్న సమస్యలు గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని సర్వే నిర్వహించడం జరిగింది. చౌటుప్పల మండలంలో ఉన్న గ్రామాల్లో సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికై పోరాటం నిర్వహిస్తామని నాయకులు తెలిపారు గ్రామంలో సర్పంచ్ల కాలం ముగిసి సంవత్సరాలు గడవడం వల్ల గ్రామాల్లో సమస్యలపై అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, చౌటుప్పల మండల నాయకులు చీర్క సంజీవరెడ్డి, చింతల సుదర్శన్, అంతటి అశోక్, చీర్కాలి అలీ వేలు కొండ శ్రీశైలం బోయ యాదయ్య చెరుకు లక్ష్మమ్మ చీమకండ్ల శ్రీరాములు, చెరుకు రమేష్ ,తూర్పునూరు జంగయ్య, చెరుకు అడువయ్య, బక్క యాదయ్య భాస్కర్ నల్ల సాయిలు యాట ముత్యాలు, శ్రీకాంత్ శేఖర్ మదర్ , రత్నం శ్రీకాంత్, నేరడ మహేష్, నక్క లింగస్వామి, బోయ మధు, రొడ్డ యాదయ్య, సిద్ధగోని శ్రీరాములు, ఏం లింగయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కపాస్ కిషాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోండి.

వ్యవసాయ విస్తరణ అధికారి సురేందర్. ప్రజాగొంతుక ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా.వ్యవసాయ మార్కెట్ కమిటీగద్వాల,అలంపూర్,పరిధిలోఉన్న శ్రీ వరసిద్ధివినాయకకాటన్ మిల్లుమరియుజోగులాంబగద్వాలమార్కెట్,పరిధిలోఉన్నబాలాజీ,కాటన్,మిల్లులయందుజరుగు తున్న పత్తి కొనుగోలు కొరకై సిసిఐ కొనుగోలు కేంద్రంలోనవంబర్21.2025 న పత్తిని అమ్ము కొనడానికి కపాస్ కిసాన్ యాప్,యందుస్లాట్,బుకింగ్,చేసుకొనుటకుగానుగురువారమునవంబర్14. 2025 ఉదయము 8.30,గంటలనిమిషాలకుస్లాట్,బుకింగ్,చేసుకొనుటకు గాను అవకాశం ఇవ్వబడునని (సి సి ఐ) పత్తికొనుగోలుకేంద్రంవారు తెలియజేసినందున వ్యవసాయవిస్తరణఅధికారిసురేందర్,రైతుసోదరులుస్లాట్,బుకింగ్,చేసుకునిరైతులుపండించిన పత్తిపంటను,ప్రభుత్వం నిర్దేశించిన అధిక ధరకువిక్రయించాల్సిందిగా వ్యవసాయ విస్తరణ అధికారి సురేందర్ రైతు సోదరులకుతెలియజేశారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల పరిధిలోని పాత దంతెనం గ్రామంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పాత దంతెనం గ్రామస్తులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు వినతి పత్రం అందజేశారు. గురువారం నరసాపురం పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేయగా సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి కావలసిన నిధులు అంచనా వేయించి గ్రావెల్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తామని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోత్కూరి శ్రీకాంత్, గ్రామస్తులు పూజారి నరేష్, కొత్త ఆశీర్వాదం, సిద్ధి ఏసుబాబు, కొత్త రాజేష్, మోతుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మల్రెడ్డి రాంరెడ్డి నగర్‌లో సీసీ రోడ్ పనులకు శ్రీకారం



14 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభం.(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ గ్రామ పరిధి మల్రెడ్డి రాంరెడ్డి నగర్ కాలనీ రోడ్ నంబర్%-%2లో సీసీ రోడ్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.ఈ పనులు రూ.14 లక్షల జనరల్ ఫండ్స్‌తో చేపట్టబడ్డాయి.కాలనీ వాసులతో కలిసి సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యం చెయ్యడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,కాలనీలలో అంతర్గత రోడ్లు మరియు మెయిన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.ఈ సందర్భంగా సీసీ రోడ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినసీఎం రేవంత్ రెడ్డి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,మహేశ్వరం ఇన్‌చార్జ్ కే.ఎల్.ఆర్,పారిజాత నరసింహ్మారెడ్డి,మున్సిపల్ కమిషనర్ సరస్వతి,డీఈ,ఏఈలకు కాలనీ వాసుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి,జగన్నాధం,యాదగిరి,పోతులూరి చారి,మనోహర్ రెడ్డి,వెంకటరమణ,బాషా వెంకటేశ్వర్లు,అశోక్ చారి,మహేష్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు



# జూబ్లీహిల్స్ గెలుపు మాదే

మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధి నవంబర్ 13) జూబ్లీహిల్స్ ఉపఎనికల్లో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ అన్నారు జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతానన్నారు6 గ్యారంటీలు, ఒక్కొక్కటి నెరవేరుసుకుంటూ వస్తుందని, మరియు సన్న బియ్యం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందన్నారు.

# తల్లాడ లో ఘనంగా అయ్యప్ప పడిపూజ



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు అయ్యప్ప స్వామి కి పంచామృతాలతో అభిషేకం కన్నుల పండుగ గా తిలకించిన అయ్యప్ప స్వాములు,భక్తులుతల్లాడ లో మల్లారం రోడ్ స్థానిక ఫారెస్ట్ ఆఫీస్ పక్కన బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు.తల్లాడ కి చెందిన పసుమర్తి సందీప్ ధర్మపత్ని లక్ష్మి వీరి కుటుంబం అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించాలి అని సంకల్పం తో వారి ఇంటి వద్ద నిర్వహించడం జరిగింది.తల్లాడ పీఠం అంతా అయ్యప్ప పడి పూజ కుసుమారు గా 150 మంది స్వాములు హాజరైనారు అర్చకులు మణికంఠ గురు స్వామి తో అయ్యప్ప పడి పూజ నిర్వహించి అభిషేకం,పడి వెలిగించడం జరిగింది. భజన కార్యక్రమం ఈలప్రోలు. వెంకట్ స్వామి పాటలు పడుతూ స్వాములని ఆనందింప చేయడం జరిగింది.వచ్చినటువంటి అయ్యప్ప భక్తులకి స్వాములకి తీర్థ ప్రసాదలు, ఫల్హాహారం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం లో గురు స్వాములు పొన్నేం. శ్రీకాంత్ స్వామి,బాలకృష్ణ స్వామి, భూక్యా. బాలయ్య స్వామి, కొమ్మినేని. సత్యనారాయణ స్వామి, రామయ్య స్వామి, బొడ్డు. మల్లయ్య స్వామి, సత్యం, శ్రీను స్వామి,ధూపాటి. నరేష్ రాజు స్వామి,వేమిశెట్టి. దిలీప్ స్వామి, మణికంఠ స్వామి,రాగం. నాగేశ్వరావు స్వామి,ఆర్య వైశ్య పెద్దలు అనుమోలు.సర్వేశ్వరరావు,రామారావు, సతీష్,వేమిశెట్టి.శంకర్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంతోనే కల్తీ లేని ఆరోగ్యకరమైన ఆహారం జిల్లా కలెక్టర్ .



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ మునుగోడు):మునుగోడు: సహజ వ్యవసాయం ద్వారా కల్తీలేని ఆరో గ్యకరమైన ఆహారం లభిస్తుందని, రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే నాణ్యతతో పంటలు పండుతాయ ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నా రు. దీనిని దృష్టిలో ఉంచుకొని సహ జ వ్యవసాయాన్ని ప్రో త్సహించా ల్సిన అవసరం ఉందన్నారు. గురు వారం ఆమె మునుగోడు నియోజ కవర్గంలోని కిష్టాపురం గ్రామంలో ర సాయన ఎరువులు, పురుగుమం దులు వాడకుండా యువరైతు జ క్కుల వెంకటేశ్ పండిస్తున్న సహజ పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స హ జ పంటలను ఏవిధంగా పండి స్తు న్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ పంటల వలన లాభాలు, పంటలు ఏవిధంగా ఉన్నాయి, ఈ పంటలు కావలసిన సహజ ఎరువులు వంటి వివరాలు అడిగారు. జీవామృతం జీవగణామృతం వాడతామని వెం కటేష్ చెప్పారు.సహజ వ్యవసాయం ద్వారా రైతుల ఉత్పత్తి వ్యయాలు తగ్గి, నాణ్యమై న పంటలు, పర్యావరణానికి హాని లేకుండా ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, జిల్లాలో సహజ వ్య వసాయాన్ని ప్రోత్సహించాలని, రై తులు ఈ పద్ధతిని అవలంబిస్తే భూ సారాన్ని కాపాడుతూ ఆరోగ్యకర మైన పంటలను ఉత్పత్తి చేయగలు గుతారని అన్నారు.సహజ పద్ధతిలో సాగుచేయాల ను కున్న రైతులకు సాంకేతిక సాయం అందించాలని అధికారులకు సూ చించారు. ఈనెల 22 న నల్లగొండ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉ దయాదిత్య భవన్ లో సహజ వ్య వసాయంపై విజయరామ సహజ వ్యవసాయ నిపుణుల అవగా హ న శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామ న్నారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీని వాస్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా వ్యవసా య అధికారి శ్రవణ్ కుమా ర్, ఆర్డీవో శ్రీదేవి ,జిల్లా అనంతరెడ్డి ఏడి వేణు గోపాల్ తదితరులు పా ల్గొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో క లెక్టర్ ఆకస్మిక తనిఖీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్ర మాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెం టనే కొనుగోలు చేయాలని జిల్లా క లెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గు రువారం ఆమె మునుగోడులో ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు పరి శీలించారు.17 శాతం తేమతో, తాలు ,తరుగు లేకుండా. నాణ్యత ప్రమాణలతో వ చ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని, వ ర్షం కూడా లేనందున తేమను పరి శీలించి రైతులకు మేలు జరిగే వి ధంగా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చే శారు.పి పి సిసెంటర్లో రైతులతో మాట్లా డుతూ ఏమైనా ఇబ్బందులు ఉ న్నాయా అని అడిగినారు. రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఏ ఇబ్బంది లేవని చెప్పారు. పత్తి కొ నుగోళ్ల పై ఆమె మాట్లాడుతూ రై తులు 12 శాతం వరకు తేమ వ చ్చిన తర్వాత స్లాట్ బుక్ చేసు కో వాలని అప్పుడు పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అద న పు కలెక్టర్ జె. శ్రీనివాస్. జిల్లా గ్రా మీ ణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపికృష్ణ , జిల్లా పౌరసరఫరాల అధి కారి వెంకటేష్, జిల్లా సహకార అధి కారి పత్య నాయక్, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ నరేష్, సెక్రటరీ సుఖేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బాలల దినోత్సవ సందర్భంగా ప్రాథమికోన్నత

# పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్13::మద్దూరు,న్యూస్::బాలల దినోత్సవ సందర్భంగా మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచ, చిత్రలేఖనం, క్విజ్ వంటి పోటీలను నిర్వహించారు. ఈ క్రీడలలో పాఠశాల విద్యార్థులు చురుకుగా పాల్గొని, విజయాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ మాట్లాడుతూ, సృజనాత్మకతను ప్రేరేపించడం మరియు యువ మనస్సులు వారి ఆలోచనలను, కళ మరియు వ్యాసరచనల ద్వారా వ్యక్తీకరించడానికి ప్రేరేపించడం ఈ పోటీల లక్ష్యమని వారు తెలియజేశారు.



# నీటి సరఫరా పై సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం నరసాపురం రైతు వేదిక భవన్లో తాలిపేరు కెనాల్ మూడవ జోన్ పరిధిలో రెండవ పంట నీటి సరఫరాపై నీటిపారుదల శాఖ అధికారులు నడికుడి రెగ్యులేటర్ ఆయకట్టు రైతులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగారెండవ పంట నీటి సరఫరాకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరిగింది. ఇందులో భాగంగా డ్యాం గేట్ల మరమ్మత్తులు, కాలువలపై తక్షణమే చేపట్టవలసిన రిపేర్ పనుల గురించి అధికారులు రైతులకు వివరించారు. కాలువల మరమ్మతులు వేగంగా పూర్తి చేసినప్పుడే నీరు చివరి అంచు రైతులకు చేరుతుందని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా కొంతమంది ఆయకట్టు రైతులు రెండో పంట నిమిత్తం నీరు విడుదల చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. దీనిపై అధికారులు రైతులతో మరోసారి సమావేశం నిర్వహించి తగిన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తెల్లం సీతమ్మ , ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సయ్యద్ అహ్మద్ జానీ, డీఈఈ మధుసూదన్, తిరుపతి రావు, ఏఈలు మరియు మూడవ జోన్ పరిధిలోని ఆయకట్టు రైతులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఐహెచ్‌ఆర్పిసి తెలంగాణ ఇంచార్జిగా బాసంపల్లి శ్రీకాంత్ నియామకం



కుత్బుల్లాపూర్ నవంబర్ 13 ( ప్రజా గొంతుక )అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ సంఘం (ఐహెచ్‌ఆర్పి) తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీగా కుత్బుల్లాపూర్ జీడిమెట్లకు చెందిన బాసంపల్లి శ్రీకాంత్ నియమితులయ్యారు. గురువారం వారికి నియామక పత్రం అందజేసిన సంఘం నాయకులు తెలంగాణ అవినీతి నిరోధక సెల్ ప్రత్యేక బాధ్యతలను అప్పగించి అభినందనలు తెలిపారు. తెలంగాణ సమాజం పట్ల దయతో చిత్తశుద్ధి నిజాయితీతో మానవ హక్కులపై పనిచేస్తున్న బాసంపల్లి శ్రీకాంత్ అభినందనీయులని అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ సంఘం జాతీయ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు అన్నారు. తెలంగాణ ఇంచార్జిగా నియామకపత్రం అందజేయడంతో పాటు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. స్వార్థంతో సామాన్య ప్రజలను అనారోగ్యానికి గురిచేసి బాధపెట్టే అధికార దుర్వినియోగాన్ని నిరోధించడానికి, సాధారణ ప్రజలకు ప్రయోజనకరంగా న్యాయం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసంతో తనకు తెలంగాణ రాష్ట్రం ఇంచార్జిగా అవినీతి నిరోధక సెల్ బాధ్యుడిగా నియమించిన నేషనల్ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలని, తనకు అప్పగించిన బాధ్యతలను ప్రజల హక్కుల కోసం సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని బాసంపల్లి శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ సంఘం సభ్యులు, జాతీయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జూదంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి నలుగురు అరెస్ట్

జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 13) గురు వారం రోజు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజశేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం ఆధారంగా కుల్చారం మండలం యెనగండ్ల గ్రామ పరిధిలోని అమ్మోరు ఆలయం వెనుక జూదం ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు.ఈ దాడిలో నలుగురు వ్యక్తులను పట్టుకొని, వారివద్ద నుండి రూ.16,712/- నగదు, 4 మొబైల్ ఫోన్లు మరియు 52 ఆట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన వస్తువులు మరియు పట్టుబడిన నలుగురు జూదగాళ్లను కుల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ %-%జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు.కష్టపడానిదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 14 నవంబర్ 2025

## లైసెన్స్ డ్ సర్వేయర్లకు గౌరవ వేతనం ఇచ్చి ఉపాధి కల్పించాలి. జిల్లా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ కి వినతి పత్రం అందజేసిన లైసెన్స్ డ్ సర్వేయర్లు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:13:: మద్దూరు:: తెలంగాణ అకాడమీ ఆఫ్ లాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ 2025 మే3 ద్వారా, 50 రోజుల శిక్షణ అనంతరం, జే.ఎన్టీ.యూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులమై, మాకు కేటాయించబడిన మండల కార్యాలయాలలో 40 రోజుల అప్రెంటిస్షిప్ పూర్తిచేసి అసెస్మెంట్ పరీక్ష కూడా ఉత్తీర్ణులమై, అక్టోబర్19న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్వేయర్ లైసెన్స్ పట్టాలను పొందియున్నాము, కానీ ఎటువంటి వేతనమంటు లేదని, లైసెన్సుడ్ సర్వేయర్లకు కమిషన్ ఆధారంగా కాకుండా గౌరవ వేతనమిచ్చి ఉపాధి కల్పించాలని గురువారం జనగామ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మరియు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మరియు అడిషనల్ కలెక్టర్ పి బెన్షాలం, ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లైసెన్స్ సర్వేయర్లు మాట్లాడుతూ, వారు తెలంగాణ రాష్ట్రంలో లైసెన్డ్ సర్వేయర్లుగా ప్రభుత్వ అనుమతితో భూసర్వే రికార్డుల సవరణ, భూభారతి ఎంట్రీలు, నాలా మ్యాప్ ప్రక్రియలు, సర్వే డేటా అప్డేట్ వంటి ముఖ్యమైన విధులు నిర్వర్తించడానికి, నిరంతర సేవలు అందించడానికి వారిని లైసెన్స్ సర్వేయర్లు గా ప్రభుత్వం వారు నియమించుకున్నారు. కానీ, ఇప్పటికీ వారి సేవలకు ప్రభుత్వ స్థాయిలో స్థిర గుర్తింపు అంటూ పారితోషిక భరోసా అనేది లేదని, భూసర్వే రంగానికి ప్రభుత్వానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బంది వారే అని అన్నారు, అయినప్పటికీ ఏవిధమైన స్థిర ఉద్యోగస్థాయి లేకపోవడం వలన రాష్ట్రంలో చాలా మంది సర్వేయర్లు ఆర్థిక సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో లైసెన్స్ సర్వేయర్లకు ఉపాది కల్పించి, గౌరవ వేతనం ఇప్పించి, ప్రభుత్వ నియంత్రణలో ఉంచవలసిందిగా జి.ఓ ని విడుదల చేయాలని, వారి సేవలకు సామాజిక భద్రత, జీవిత బీమా మరియు శాశ్వత గుర్తింపు ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పథకాల అమలులో నిబద్ధతతో సాంకేతిక నైపుణ్యంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని. వారికి తగిన గుర్తింపు లభిస్తే సర్వేరంగం మరింత సమర్థవంతంగా మారి ప్రజలకు సేవలు వేగంగా అందించే అవకాశం ఉంటుందని విన్నవించుకున్నారు. వారి వినతికి దయతో సానుకూలంగా స్పందించి, వారి సేవలను గుర్తించి, లైసెన్డ్ సర్వేయర్లకు కమీషన్ ఆధారంగా కాకుండా గౌరవ వేతనం ఇచ్చి ఉపాధి కల్పించగలరని జిల్లా అధికార యంత్రాంగ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.








## రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీ రిజర్వేషన్లు కల్పించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట/ ములుగు/ (నవంబర్ 13) : విద్య,ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారానే కల్పించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో పొందపరచాలని బీసీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం బీసీ జేఏసీ పిలుపులో భాగంగా ముంజాల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కల్పించడానికి తీసుకువచ్చిన రెండు బిల్లులతో పాటు ఆర్డినెన్స్ ను సైతం హైకోర్టు కొట్టి వేసిందని,న్యాయస్థానాల్లో బీసీ బిల్లులు నిలువని తెలిసినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేయడానికి ప్రయత్నం చేశారని ఆయన విమర్శించారు.రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం ఏకైక మార్గమని,అందుకు బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు.సీఎం రేవంత్ రెడ్డికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాల జేఏసీ హన్మకొండ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బిసి ఉద్యమానికి మద్దతు పలుకాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ హన్మకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,వడ్డెర సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ తురక వీరబాబు,బీసీ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సారయ్య,బీసీ జేఏసీ జిల్లా నాయకులు గుండమీది వెంకటేశ్వర్లు,డిబీఎఫ్ జిల్లా నాయకుడు బొచ్చు సాంబయ్య,బీసీ జేఏసీ మండల అధ్యక్షుడు రాణా ప్రతాప్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్,బీసీ జేఏసీ జిల్లా సహాయ కార్యదర్శి కొండి సదానందం,జిల్లా నాయకులు దూడబోయిన శ్రీనివాస్ యాదవ్,సతీష్, మహిళా నాయకులు కవిత,లక్ష్మి,సరోజన తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్పీ జిల్లా అధ్యక్షులుగా మామిడి అంజయ్య

### జిల్లా ప్రధాన కార్యదర్శి గా మీర్ అక్బర్



ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 13)సూర్యాపేట: తెలంగాణ రాజ్యాధికార పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గా మీర్ అక్బర్ లు నియమితులయ్యారు. ఈ మేరకు టిఆర్పి రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తమ నియామకానికి సహకరించిన టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జీ వట్టే జానయ్య యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్పీ ఆధ్వర్యంలో బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా కృషి చేస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సహకారంతో టిఆర్పీని జిల్లాలో బలోపేతం చేసేందుకు అహర్నిశలు పాటుపడతామని తెలిపారు.



## అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ యూత్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట/గోరికొత్తపల్లి (నవంబర్ 13) : భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలంలోని బిఆర్ఎస్ యూత్ నాయకులు బొమ్మ కంటి అరవింధ్ తండ్రి రవి గురువారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న వారి స్నేహితులు కాంగ్రెస్ యూత్ నాయకులు రవి అంతిమయాత్రలు పాల్గొని పాడేమోసి వారి రవి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు ఈర్ల రాంబాబు పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు శ్యామ్, మండల నాయకులు యాకు బాబు, పవన్, రాజు సుధాకర్ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## నూతన బోరును ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌతుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు,భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో వేయించిన బోరుని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ గారు,మొగుదల రమేష్ గౌడ్, తోర్పునూరి నర్సింహా గౌడ్, పెద్దగొని రమేష్ గౌడ్,చెవగొని మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత రైతులను ఆదుకోండి...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవడం నేర్చుకో అని ,బీఆర్ఎస్ నాయకుడు ఇమ్మడి జితేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల చివరి నుండి ఈ నెల మొదలుకొని రెండు తుఫానుల వల్ల జనగాం నియోజకవర్గంలో రైతులు చాలా వరకు నష్టం వాటిల్లి దిగులుతో ఉంటే వాళ్ల వద్దకు వెళ్లి పరామర్శించకుండా అంతేకాకుండా ప్రభుత్వ నుండి రైతులకు ఆర్థిక సాయం అందే విధంగా చూడాల్సిన అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ లీడర్ కొమ్మూరీ ప్రశాంత్ రెడ్డి నిన్న తన పుట్టినరోజు సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జనగామ నియోజకవర్గంలో తుఫాను వలన నష్టపోయిన రైతులు కనబడడం లేదా వారిని ఆదుకోవాలని లేదా అని ఎద్దేవ చేశారు.పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటం చేయడం దేనికి అదే ఆర్భాటం రైతులను ఆదుకోవడంలో చూపించు అని అన్నారు.జనగామ నియోజవర్గంలో ఏ రైతును ఆదుకున్న దాఖలాలు ఉన్నాయా అని అన్నారు. కొనుగోలు కేంద్రలలో అకాల వర్షాల వలన వరి దాన్యం తడిచి కన్నీటి పర్వం అయితే కనీసం రైతుల కన్నీటి తుడవడాని వెళ్ళి పరామర్శించి ప్రభుత్వం నుండి అనుకోవాలి అని చెప్పావ ఇంతవరకు... మీ పుట్టిన రోజు సంబరాలు ఎందుకు...పుట్టిన రోజు పేరుతో తాగుబోతులను తయారు చేస్తున్నారు అని తెలియజేశారు.

## బీసీల ధర్మ పోరాట దీక్షకు మద్దతు తెలిపిన బీఎస్పీ నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (నవంబర్ 13) : హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో బస్టాండ్ కూడలి వద్ద బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష కు బీఎస్పీ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా బీఎస్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, 42% బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. బీసీ 42% రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో పెట్టకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి బీసీ రిజర్వేషన్ల మీద మాట్లాడకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఇన్చార్జి కర్రె రమేష్, బిఎస్పి హనుమకొండ జిల్లా కార్యదర్శి మేకల మేకల విష్ణు మహారాజ్ బీసీ నాయకులు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లు గీత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మంగళవారం రోజున తాటి ప్రమాదానికి గురై హైదరాబాద్ సుప్రజా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మూడు గంటలకు మరణించిన కల్లుగీత కార్మికుడు పోతుగంటి ఎల్లయ్య పార్థివ దేహం వారి స్వగ్రామం లోని బచ్చన్నపేట మండలం ,నాగిరెడ్డిపల్లె గ్రామంలో వారి ఇంటి వద్ద ఉండగా జనగామ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బూడిది గోపి సందర్శించి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటి ప్రమాదానికి గురైన వారికి ఇచ్చే ఎక్స్గ్రేషన్ నిబంధనలో 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలలోపు వారికి అని ఉన్నది దీనివల్ల 75 సంవత్సరాల వయసు ఉన్న ఎల్లయ్యకు ఎక్స్గ్రేషియో వచ్చే అవకాశం లేదని ప్రభుత్వం నిబంధనలను సడలించాలని వయసుతో నిమిత్తం లేకుండా ఎక్స్గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు.తాటి చెట్లు ఎక్కితే కానీ కానీ దొక్కాడని తాటి చెట్లు ఎక్కితే కానీ పూట గడవని పరిస్థితిలో ఉండి గత్యంతరం లేక వయోభారం అయినప్పటికిని కల్లుగీత వృత్తినే నమ్ముకుని జీవనం సాగించాడని తన భార్య పార్వతమ్మ భర్తను కోల్పోయి దిక్కు తోయని స్థితిలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం మానవతా వాదులు కల్లుగీత కార్మిక సంఘం కార్యకర్తలు గౌడ సామాజిక పెద్దలు మీకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయండి అనిపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు బాల్నే రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శంకరయ్య, మండల అధ్యక్షులు యాదన్న, పరంధాములు ,జిల్లా కమిటీ సభ్యులు కుర్ర రాజు, బసవగాని మహేందర్ ,నామాల యాదగిరి, వడ్లకొండ వెంకటేష్ ,బచ్చన్నపేట మండల సహాయ కార్యదర్శి బైరగోని బలరాం, మండల ఉపాధ్యక్షులు బైరగోని వెంకటయ్య, సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ పోతుల ఆంజనేయులు ,గ్రామ సంఘం నాయకులు పాండవుల మల్లేశం గొల్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.